
# రైతు అన్న - మీ కోసం"కార్యక్రమంలో పాల్గొన్న సొసైటీ చైర్మన్.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా నవంబర్ 25 ద్వారకా తిరుమల.**
గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు "రైతు అన్న - మీ కోసం" కార్యక్రమంలో మంగళవారం పాల్గొని కూటమి ప్రభుత్వం "అన్నదాత సుఖీభవ 2 " వ విడత డబ్బులు రైతుల ఖాతాలలో జమ చేసినందుకు రైతులను కలిసి కరపత్రాలు పంపిణీ చేసిన ద్వారక తిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు .
ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవన అధికారి అమర్నాథ్ , ఎంపీటీసీ సభ్యులు కొయ్యలముడి వెంకట సరిత రామ్మోహన్ రావు , గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంట శ్రీనివాసరావు, గ్రామ ఉద్యాన వన సహాయకులు మహేష్ ,ముళ్ళపూడి శ్రీనివాస్ , రైతులు తదితరులున్నారు.



# ద్వారకాతిరుమల నుండి సింహాచలం కాలినడకన పాదయాత్ర చేస్తున్న మాజీ జడ్పీటీసి

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా నవంబర్ 25 ద్వారకాతిరుమల.**
2024 నారా చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలని మొక్కుకున్నా మాజీ జడ్పిటిసి ఎమ్మెస్సార్ ట్రస్ట్ అధినేత మొగతడకల శ్రీనివాసరావు వారి సతీమణి లక్ష్మీ రమణి మంగళవారం ఉదయం మొక్కను చెల్లించేందుకు ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శించుకుని అనంతరం పాదుకా మండపం దగ్గర కొబ్బరికాయ కొట్టి కాలినడకన పాదయాత్ర గా మొదలుపెట్టి సింహాచలం అప్పన్న స్వామి వారి దర్శనానికి బయలుదేరారు.
ఈ కార్యక్రమంలో మొగతడకల కుటుంబ సభ్యులు , పాకనాటి శేషు, మహిళ తదితరులున్నారు.

# సమన్వయం తో పని చేసి అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలి ఎమ్మెల్యే మద్దిపాటి

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా నవంబర్ 25 ద్వారకాతిరుమల.**
జిల్లా మరియు మండల అధికారులు సమన్వయం తో పని చేసి అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు.
ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మంగళవారం పాల్గొన్నారు.




ఆయన సమావేశంలో మాట్లాడుతూ గోపాలపురం నియోజకవర్గం గ్రామీణ నేపథ్యం ఉన్న సమస్యలను సిసీ డ్రైన్లు మరియు మ్యాజిక్ డ్రైన్లు అభివృద్ధి చెయ్యాలని ధాన్యం కొనుగోలులో ప్రతి గింజను కొనుగోలు చేసేవిధంగా వ్యవసాయశాఖ చర్యలు తీసుకోవాలని రాబోయే రబీ సీజనులో యూరియా కొరత లేకుండా చర్యలు తిసుకోవాలన్నారు.
అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ బిల్డింగులను పూర్తి చెయ్యాలని విద్యా వ్యవస్థ లో సమూల మార్పు తీసుకోరావాలని, విద్యార్థులకు మానసిక ఒత్తిడిని తగ్గించి క్రీడలు, మరియు కళలను ప్రోత్సహించాలన్నారు. అందుకు గాను క్రీడా స్థలాల అభివృద్ధి చెయ్యాలని జిల్లా విద్యాధికారులకు సూచించారు.

# చిట్వేలలో ఘనంగా 78వ ఎన్సిసి దినోత్సవ వేడుకలు 30వ ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి కమాండింగ్ అధికారి కల్నల్




**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ నవంబర్ 26 జన సముద్రం న్యూస్**
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని చిట్వేలు మండలం నందు సూర్యనారాయణమూర్తి ఆదేశాల మేరకు చిట్వేలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి ట్రూప్ కమాండర్ పసుపుల రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎన్సిసి క్యాడేట్లచే 78వ ఎన్సిసి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి దుర్గరాజు మాట్లాడుతూ ఎన్సిసి శిక్షణతో క్రమశిక్షణ, దేశభక్తి అలవాడతాయన్నారు. ఈ సందర్భంగా ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్ మాట్లాడుతూ ఎన్సిసి దినోత్సవ వేడుకలలో భాగంగా "చెత్త బుట్టలను సరైన రీతిలో ఉపయోగించడం ఎలా" అనే అంశంపై సెమినార్ నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ సెమినార్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎన్సిసి క్యాడెట్లు సాయి సుజిత్, భరత్, కార్తీక్, ముస్కాన్, రుకయ, వైష్ణవి లకు సీనియర్ ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, దాత జానీతో కలిసి బహుమతి ప్రధానం చేయడం జరిగిందన్నారు. తదనంతరం ఎన్సిసి క్యాడట్లతో కలిసి పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, దాత జానీ, ఎన్సిసి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో జెర్సీ ఆవు మృతి

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 25 )**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గుండ్ల నర్సింలు తండ్రి పేరు కాశయ్య అను అతను వ్యవసాయ కూలిగా పని చేస్తూ 10 గుంటల భూమిలో అతడు పాడి ఆవును సాదుకుంటూ ఆవు ఇచ్చే పాలతో తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు ఈరోజు ఉదయం 10 గంటలకు ఆవును మేత కోసం వదలగా మేత మేస్తూ ఉండగా మైసమ్మ చెరువు సమీపంలో కరెంటు పోల్ దగ్గర మేత వేస్తూ పోలు కు తగులుకొని అక్కడే కుప్పకూలిపోయింది అతను గమనించి కింద పడిపోయిందని చూడగా కాళ్లు చేతులు కొట్టుకుంటూ అక్కడే చనిపోయింది దిక్కుతోచని స్థితిలో ఉన్న నర్సింలు చుట్టుపక్కల ఉన్నవారిని పిలువగా ఎవరు కూడా సమీపంలో లేనందున తను సాదుకుంటున్న ఆవు కు ఒక లేగ జెర్సీ ఆవుకు ఒక లేగా దూడ కూడా



ఉన్నందున తను ప్రతిరోజు ఆ. ఆవునే నమ్ముకుని బ్రతుకుతున్న రైతు కుటుంబం ఆవేదనతో విలపిస్తున్నాడు
ప్రభుత్వం తనను ఆదుకొని న్యాయం చేస్తారని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాడు

# తాటిబెల్లం ఉపయోగాలు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి

**(జనసముద్రం)( రాజుపాలెం):**
తాటిబెల్లం అనేది తాటి చెట్టు నుంచి వచ్చే నీటిని (తాటి కల్లు /నీరా) ఉడికించి తయారు చేసే సహజ సిద్ధ తీపి పదార్థం. ఇది సాధారణ చక్కెర లేదా చెరకు బెల్లం కంటే ఎక్కువ పోషకాలు కలిగి ఉంటుంది. చక్కెరతో పోల్చితే దీనిలో ఖనిజ లవణాలు 50-60 రెట్లు ఎక్కువ ఉంటాయి (ఐరన్, మెగ్నీషియం, కాల్షియం, పొటాషియం వంటివి). ఇది రుచికరమైనది మాత్రమే కాకుండా ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది.
తాటిబెల్లం వల్ల కలిగే ముఖ్యమైన ఉపయోగాలు తెలుసుకుందాం :

**రక్తహీనత (అనీమియా) తగ్గుతుంది :**
దీనిలో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. రోజూ కొద్దిగా తింటే హిమోగ్లోబిన్ పెరిగి, రక్తం పెరుగుతుంది. ముఖ్యంగా మహిళలకు, పిల్లలకు చాలా మంచిది.

**జీర్ణక్రియ మెరుగుపడుతుంది :**
భోజనం తర్వాత చిన్న ముక్క తాటిబెల్లం తింటే జీర్ణశక్తి పెరిగి, మలబద్ధకం (కాన్స్టిపేషన్) తగ్గుతుంది. పేగులు శుభ్రమవుతాయి.

**శరీరాన్ని శుభ్రపరుస్తుంది (డీటాక్స్) :**
కాలేయం (లివర్), రక్తం, పేగులు - అన్నీ శుభ్రమవుతాయి. వ్యర్థ పదార్థాలు బయటకు పోతాయి.



**. ఎముకలు, కీళ్లు బలోపేతమవుతాయి :**
కాల్షియం, మెగ్నీషియం ఎక్కువ ఉండటం వల్ల కీళ్ల నొప్పులు, ఆస్టియోపోరోసిస్ వంటివి తగ్గుతాయి.

**.జలుబు, దగ్గు, గొంతు నొప్పి తగ్గుతాయి :**
శ్వాసకోశ సమస్యలు (ఆస్తమా, సైనస్) నుంచి ఉపశమనం కలుగుతుంది. శీతాకాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది.

**చర్మం అందంగా మెరుస్తుంది :**
యాంటీ-ఆక్సిడెంట్లు ఉండటం వల్ల మొటిమలు, మచ్చలు తగ్గి, చర్మం మెరుస్తుంది.
మైగ్రేన్ తలనొప్పి తగ్గుతుంది
ఉదయాన్నే ఖాళీ కడుపున కొద్దిగా తింటే మైగ్రేన్ బాధ తగ్గుతుంది.

**. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి :**
మెగ్నీషియం ఉండటం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది.

**. బరువు తగ్గడానికి సహాయపడుతుంది :**
గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ (సుమారు 35-50), చక్కెరలా బ్లడ్ షుగర్ ఒక్కసారిగా పెరగదు. పొటాషియం ఉండటం వల్ల వాటర్ రిటెన్షన్ తగ్గుతుంది.

**. మహిళలకు ప్రత్యేకం :**
నెలసరి సమయంలో నొప్పులు తగ్గుతాయి. బాలింతలకు పాల ఉత్పత్తి పెరుగుతుంది.

**ఎలా తినాలి?**
రోజూ 10-20 గ్రాములు (చిన్న ముక్క) మాత్రమే తినండి. ఎక్కువ తింటే క్యాలరీలు ఎక్కువవుతాయి.
టీ/కాఫీలో చక్కెర బదులు వాడండి.
పండ్లు, పాయసం, లడ్డూలలో వాడవచ్చు.
భోజనం తర్వాత ఒక ముక్క తింటే జీర్ణం బాగా అవుతుంది.
తాటిబెల్లం చాలా మంచిదే కానీ, డయాబెటిస్ ఉన్నవాళ్లు మీకు దగ్గర్లోని డాక్టర్ సలహా తీసుకోండి. ఎక్కువ తింటే బరువు పెరిగే అవకాశం ఉంది.
బిపంచదార స్థానంలో తాటిబెల్లంను చేర్చుకుంటే ఆరోగ్యం మరింత మెరుగుపడుతుంది! డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి

# సంక్షోభంలో ఉన్న సాగుకు సంక్షేమమే ఊతం..! ఐదేళ్లు అరాచకం రాజ్యమేలింది..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, రెంటచింతల, నవంబర్ 25 :**
సంక్షోభంలో ఉన్న సాగుకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలే రైతుకు ఊతమని మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం రెంటచింతల లోని ఆంజనేయస్వామి మాన్యంలో వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన "రైతన్నా మీకోసం' కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్థానికంగా ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వ్యవసాయ శాఖ వారు ఏర్పాటు చేసిన వేదికపై "రైతన్నా మీకోసం" కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని తెలియపరిచే కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి రైతులకు కరపత్రాలు అందించి అవగాహన పరిచారు.
ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రైతులు సాంకేతికతను అందిపుచ్చుకున్న నాడే వ్యవసాయం లాభసాటిగా మారుతుందని జోష్యం చెప్పారు.ప్రపంచవిపణిలోఏ వ్యవసాయ ఉత్పత్తులకు డిమాండ్ ఉందో తెలుసుకొని ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని సూచించారు.




జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అప్పులు ఊబిలో ఉన్న రైతును అన్ని విధాలుగా ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెం నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని వివరించారు. ఖరీఫ్, రబీ సీజన్లలో రైతులకు మేలైన విత్తనాలు, ఎరువులను అందించడంతో పాటు అన్నదాత సుఖీభవ పథకం ద్వారాపెట్టుబడిసాయంఅందించి ఆదుకుంటున్నారని



చెప్పారు.

**ఐదేళ్లపాటు అరాచకం రాజ్యమేలింది..!**
జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అరాచకం రాజ్యమేలుందనిఎమ్మెల్యే జూలకంటి విమర్శించారు. ప్రజల హక్కులు కాల రాయపడ్డాయని, అన్ని వర్గాల స్వేచ్ఛను హరించారని వాపోయారు.
మరో10సంవత్సరాలు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉంటే .., దేశంలో ఆంధ్రరాష్ట్రం నెంబర్ వన్ గా ఉంటుందని వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, మండలకూటమినాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తాం : యార్లగడ్డ







**గన్నవరం : జనసముద్రం ప్రతినిధి సురేష్**
గన్నవరం నియోజకవర్గం లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రభుత్వ విప్, గన్నవరంఎమ్మెల్యేయార్లగడ్డవెంకట్రావుహామీఇచ్చారు. గన్నవరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 200 మంది లబ్ధిదారులకు రూ. 10.63 కోట్ల విలువ చేసే ఇళ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ దస్తావేజుల పంపిణీ చేశారు. స్థానిక రోటరీ ఆడిటోరియంలో మంగళవారంసాయంత్రంజరిగిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు యార్లగడ్డ చేతుల మీదుగా ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ పేదలు ఇళ్ళు నిర్మించుకున్న ప్రభుత్వభూములు క్రమబద్ధీకరిస్తూ వారికి పట్టాలి ఇచ్చేందుకు మంత్రి లోకేష్ ప్రత్యేకత చాలా తీసుకుని జీవో జారీ చేయించి మంగళగిరిలో 3500 మందికి ఇళ్ళ పట్టాలు ఇచ్చారని, ఇదే జీఓ ప్రకారం గన్నవరంలో పట్టాలు ఇవ్వాలని తాసిల్దార్ని ఆదేశించిన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.
ఈ మేరకు పట్టాలి ఇస్తున్నట్లు చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో అర్హులందరికీ ఇళ్ల పట్టాలు ఇస్తామన్న ఎన్నికల హామీలు నెరవేర్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూముల్లో ఇళ్ళు నిర్మించుకున్న పేదలకు భూములను క్రమబద్ధీకరిస్తూ రిజిస్ట్రేషన్ ఖర్చు కూడా లేకుండా ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేయించి పట్టాలిస్తున్నట్లు చెప్పారు. పేదలకు తన చేతుల మీదుగా ఇళ్ళ పట్టాలు ఇవ్వటం అదృష్టంగా భావిస్తున్నట్టు యార్లగడ్డ పేర్కొన్నారు. అరాచకాలకు నిలయమైన గన్నవరంలో అరాచకాన్ని పారదోలి అభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వివరించారు.
ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, ఇంచార్జ్ సర్పంచ్ పాలడుగు నాని, టిడిపి టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, విజయవాడ రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు గొడ్డళ్ళ చిన్నరామారావు,బాపులపాడు అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, టీడీపీ నాయకులు మేడేపల్లి రమ, బోడపాటి రవి, కొమ్మరాజుసుధీర్, పడమట రంగారావు, గుజ్జర్లపూడి బాబురావు, జాస్తి శ్రీధర్, బిజెపి నాయకులు నాదెండ్ల మోహన్,కానూరు శేషమాధవి,తదితరులుపాల్గొన్నారు.

# ఘనంగా వ్యాయామ ఉపాధ్యాయుల దినోత్సవం మహబూబాబాద్ జిల్లా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు. గండు మురళి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్ నవంబర్ 25,**
మహబూబాబాద్ జిల్లా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గండు మురళి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో వ్యాయామ ఉపాధ్యాయుల దినోత్సవంను పురస్కరించుకునిప్రత్యేకకార్యక్రమంనిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ అభివృద్ధికి కీలక పాత్ర పోషించిన, "ఫాదర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్"గాపేరుగాంచినహ్యారీక్రోబక్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
శారీరక విద్య ప్రతి విద్యార్థి సమగ్ర అభివృద్ధికి ఎంతో ముఖ్యము.అధ్యక్షుడు గండు మురళి మాట్లాడుతూ శారీరక విద్య కేవలం క్రీడలకే పరిమితం కాదని, విద్యార్థుల్లోక్రమశిక్షణ, ధైర్యం, నాయకత్వ లక్షణాలు, ఆరోగ్యకరమైన జీవన విధానం పెంపొందించడంలో ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని,ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో వ్యాయామ ఉపాధ్యాయుల స్థాయి పెరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో



వ్యాయామ ఉపాధ్యాయులు రఘు, వినోద్, అశోక్, పాల్గొన్నారు.